నేటి నుంచి ఓదెల మల్లన్న బ్రహ్మోత్సవాలు

ఓదెల, జూలై13: జిల్లా లో ప్రసిద్ధిగాంచిన ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపట్నం, అగ్నిగుండం మహోత్సవాలకు ముస్తాబైంది. ఆలయంలో ఆదివారం రాత్రి పెద్దపట్నం మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఈవో సదయ్య, చైర్మన్ మేకల మల్లేశం తెలిపారు. 15న తెల్లవారు జామున 5గంటలకు అగ్నిగుండ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 9గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక, ఏకాదశ రుద్రాభిషేకం, తదితర పూజలు నిర్వహించనున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని అన్నారు.

ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆలయ పరిసరాలన్నీ సుందరంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా, పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి, పొత్కపల్లి, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హుజురాబాద్, కరీంనగర్ ఆర్టీసీ డిపో జాతరకు బస్ సౌకర్యం ఏర్పాటు చేశారు.

పెద్దాపూర్‌లో వైద్య శిబిరం

జూలపల్లి, జూలై 13 : పెద్దాపూర్‌లోని పంచాయతీ కార్యాలయంలో శనివారం జూలపల్లి ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. మురుగు నీటి కాల్వల నిర్వహణ, గుంతల్లో మురుగు నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక్కడ మండల ప్రత్యేకాధికారి రామస్వామి, ఎంపీడీవో పద్మజ, వైద్యాధికారి సంపత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య, సంకెండ్ల లక్ష్మణ్, కొండపెల్లి కృష్ణమూర్తి, తీగల అశోక్, సీపెల్లి అంజయ్య, కంకణాల శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సంపత్‌రెడ్డి

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

జ్యోతినగర్(రామగుండం), జూలై 13: రామగుండం పోలీస్టేషన్ శివారు ప్రాంతంలోని పేకాట స్థావరంపై శనివారం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ రవిప్రసాద్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా ఏడుగురు పేకాట రాయుళ్లను పట్టుకోని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 17,200 నగదు, రెండు ద్విచక్రవాహనాలు, ఒకఆటో, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీన పరుచుకోని విచారణ నిమ్మిత్తం పట్టుకున్న సొత్తు, పేకాటరాయుళ్లను రామగుండం పోలీస్టేషన్‌లో అప్పగించారు. పట్టుబడిన పేకాట రాయుళ్లు గోదావరిఖనికి చెందిన ండీ బషీర్, అంతర్గాంకు చెందిన ఆల్లకుంట రమేశ్, ఎన్టీపీసీకి చెందిన శ్రీనివాస్, పుట్నూరిలు, చింత మణికాంత, తమ్మిశెట్టి మహేశ్‌లు ఉన్నారు. మరో ఇద్దరు అంతర్గాం, రామగుండం చెందిన ధరంగుల రవి, నరేశ్ పరారీలో ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఇక్కడ హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాశ్, అఖిల్, మల్లేశ్, రాజేందర్, సునీల్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536
PLOT FOR SALE
★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327686
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

మోటార్ వర్కర్స్ యూనియన్ మహాసభలు

రామగిరి, జూలై 13: ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించనున్న మోటార్ వర్కర్స్ యూనియన్ 3వ మహాసభలను విజయవంతంచేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఇ నరేశ్ కోరారు. శనివారం సెంటినరీకాలనీలోని జీఎం ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్టర్ విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది మోటార్ రంగంలో పని చేస్తున్నారనీ, వీరికి ఏలాంటి రక్షణ, భద్రత లేదన్నారు. మోడీ ప్రభుత్వం మోటార్ రంగ కార్మికుల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని, పెనాల్టీలు, అక్రమ వసూళ్లు విచ్చలవిడిగా పెంచారని, దీనితో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. ఈట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. నాయకులు ఐ కృష్ణ, వెంకన్న, శ్రీనివాస్, మోహన్, లింగయ్య, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్ :చిన్నకల్వలలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ధర్మారం : పత్తిపాకలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి, జూలై13: వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి బల్దియా కమిషనర్ ఆకుల వెంకటేశ్ సూచించారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం పలు వార్డుల్లో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని, డ్రైనేజీలో చెత్త నిల్వలేకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని సిబ్బందికి సూచించారు. మురికి కాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. కూరగాయల మార్కెట్, మటన్ మార్కెట్‌ను సందర్శించి హోల్ సేల్ దుకాణాల ముందు సిమెంట్ గాజుల ఏర్పాటు చేయాలని, మిగిలిన కూరగాయలను బయట పడేయకుండా అందులో వేసినట్లయితే మున్సిపల్ సిబ్బంది తీసుకవెళ్తారన్నారు. మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ అనిల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, వార్డు ఆఫీసర్ భూమేష్, ఆల్కజ వాన్లు జయరాజ్, మోహన్, వేణు, మెప్మా ఆర్పీ స్రవంతి, మెడికల్ ఆఫీసర్ మమత, ఏఎన్‌ఎం సరోజ, ఆశ వర్కర్ మరియమ్మ పాల్గొన్నారు.

కోల్‌సిటీ : నిల్వ నీటిని పారబోయిస్తున్న రామగుండం కమిషనర్

నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలి

ధర్మారం,జూలై13:గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే నిత్యం పారిశుధ్యంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ జీపీ కార్యదర్శులకు, వైద్య సిబ్బందికి సూచించారు. చామనపల్లి,పత్తిపాక గ్రామాలను ఆమె సందర్శించారు. పారిశుధ్య పరిస్థితులను ఆమె పరిశీలించారు.వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయా గ్రామాలలో జ్వరాల సర్వే పూర్తి చేసి నివేదిక అందించాలని వైద్య సిబ్బంది,ఏఎన్‌ఎంలకు అదనపు కలెక్టర్ సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో ఐ ప్రవీణ్ కుమార్,ఎంపీవో రమేశ్,జీపీ కార్యదర్శులు తిరుపతి,శిరీష,అంగన్‌వాడి టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు,వీవోఏలు ఉన్నారు.

సుల్తానాబాద్ రూరల్,జూలై 13: చిన్నకల్వలలో వెటర్నరీ డాక్టర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ శైలజ, పంచాయతీ కార్యదర్శి సతీశ్, సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. డెంగీ, మలేరియా జ్వరాలపై ఆరా తీశారు. డెంగీ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో గర్రెపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి స్వప్న పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌వో స్వప్న, ఏఎన్‌ఏం అరుణ, గ్రామ ఫీల్డ్ అసిసెంట్ శోభ, సీఏ సమ్మక్క, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు ఉన్నారు. అల్లీపూర్‌లో గర్రెపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఐదు బృందాలుగా విడిపోయి పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ డ్రమ్ముల్లో, ఇతర పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించామని వైద్యాధికారులు తెలిపారు. సోమవారం వైద్యశిబిరం ఉంటువదని చెప్పారు. జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, ప్రోగాం అధికారి సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, వైద్యుడు అనుదీ, ఎంపీవో ఫయాజ్ అల్లీ, ఆరోగ్య శాఖ సూపర్ వైజర్లు, ఏఎన్‌ఏంలు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, జూలై 13: నిట్టూరు, నిమ్మనపల్లి గ్రామాల్లో శనివారం పర్యటించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. వీధులను కలియ తిరిగారు. ఆయన వెంట ఎంపీడీవో గుణ్ణాల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు రమేశ్,మహేశ్ పాల్గొన్నారు.

మంథని, జూలై 13: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయవ ఏరియాలో వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది బాలింతలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తి గత శుభ్రత పాటించడం వల్ల సీజనల్ వ్యాధులు ధరిచేరవన్నారు.

కమాన్‌పూర్, జూలై 13: జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడి జూలపల్లిలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అనంతరం సిబ్బందికి కూడా దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో శేషయ్య, కార్యదర్శి వెంకటరమణ, భూమయ్య పాల్గొన్నారు.

ఇంటి ఆవరణలో నిలువ నీరు ఉండొద్దు

కోల్‌సిటీ, జూలై 13: రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఆయన క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పారిశుధ్యం మెరుగుపడేందుకు తీసుకుంటున్న చర్యలను స్వయంగా పరిశీలించారు. దోమలు, ఈగల లార్వా పెరగకుండా టైర్లు, కుండీలు, కొబ్బరి చిప్పల్లో నిలువ నీటిని ఉంచరాదన్నారు. వర్షాకాలంలో కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు.

మంచినీరు ఇప్పించండి మహాప్రభో

- ఆర్‌ఓఆర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టండి
- 33వ డివిజన్‌లో నిరసన

వాటర్ ప్లాంట్ వద్ద నిరసన తెలుపుతున్న కార్పొరేటర్, డివిజన్ ప్రజలు

కోల్‌సిటీ, జూలై 13: ఓసీపీ-5 ప్రభావిత ప్రాంతాలైన గోదావరిఖనిలోని పైవింక్లయిన్, పరశురాంనగర్, జవహర్‌నగర్ ప్రాంతాల ప్రజలకు శుద్ధ జలాలు అందించేందుకు సింగరేణి యాజమాన్యం స్థానిక పరశురాంనగర్ వద్ద నిర్మించింది. ఆర్‌ఓఆర్ వాటర్ ప్లాంట్ నిర్వహణలో చేతులెత్తేసిందని 33వ డివిజన్ ప్రజలు ఆరోపిస్తునారు. ఈమేరకు ఆ డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్‌తో కలిసి స్థానికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పీలు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది శనివారం ఆర్‌ఓఆర్ వాటర్ ప్లాంట్ వద్ద టీడీఎస్ మీటర్ రింగ్ ద్వారా నీటిని పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడారు. యుద్ధ ప్రాతిపదికన ప్లాంట్ మరమ్మతు పనులు చేపట్టి డివిజన్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఓసీపీ-5 వల్ల ఇప్పటికే డివిజన్ ప్రజలు వాతావరణ కాలుష్యం వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారనీ, కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన జలాలు అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. ఆర్జీ-1 జీఎం జోక్య ంచేసుకొని వెంటనే మరమ్మతు పనులకు ఆదేశించాలని కోరారు. పీహెచ్‌సీ స్టాఫ్ నర్సు సోని, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మీ, శ్రీమాల, నిర్మల, శ్రీలత, ఆర్‌పీలు విజయ, సంస్కృత, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న జీఎం, అధికారులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి

యైటింక్లయిన్‌కాలనీ జూలై 13: ప్రతీ ఉద్యోగి ఒక మొక్కనాటిని దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనా రాయణ సూచించారు. శనివారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 బేస్‌వర్క్‌షాప్ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవానికి హాజరై మొక్కలు నాటారు. ఈ సంవత్సరం ఆర్జీ-2 ఏరియాలో 43 హెక్టార్లలో లక్ష మూడు వేల మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే 15వేల మొక్కలను ఉద్యోగులకు, పరిసర గ్రామాల ప్రజలకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఓసీపీ-3 పీఓ మధుసూధన్, పీఈ రాజాజీ, డీజీఎం(ప) జీ.రాజేంద్రప్రసాద్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, పర్యావరణ అధికారి సురేశ్ బాబు, ఏరియా సర్వే అధికారి బూక్య దేశాయ్, బేస్‌వర్క్‌షాప్ ఇంచార్జీ రామకృష్ణ, జనార్దన్, ఎస్ఎస్ఓ మహమ్మద్ షరీఫ్, పిట్ సెక్రటరీ ఇజ్జ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రెస్క్యూ జీఎంకు సన్మానం

రెస్క్యూ జీఎంను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

యైటింక్లయిన్ కాలనీ: సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో గల మైన్స్ రెస్క్యూ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన జీఎంను టీబీజీకేఎస్ నాయకులు శనివారం సన్మానించారు. రెస్క్యూ ట్రయాండ్ పర్సన్స్ యాక్టివ్‌గా పని చేయాలని, రెస్క్యూ కు మరింత పేరు తేవాలని కోరారు. టీబీజీకేఎస్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్ల రవీందర్ రెడ్డి, మాధవరావు, ఇంజినీర్ నరసింహారావు, చంద్రశేఖర్ తదితరులున్నారు.

గోరింటా పండింది

గోరింటాకు చూపుతున్న మహిళలు

కోల్‌సిటీ, జూలై 13: రామగుండం నగర పాలక సంస్థ 25వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో మహిళలు శనివారం గోరింటాకు వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. సహజంగా పెరిగే గోరింట చెట్ల ఆకులను తీసుకవచ్చి మహిళలు ముందుగా గౌరీ పూజ చేశారు. అనంతరం ఆకులను రోట్లో వేసి మెత్తగా నూరి ఒకరికొకరు అరచేతులను మైదాకుతో అలంకరించుకున్నారు. ఆ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ముఖ్యతిథిగా హాజరై గోరింటాకు ప్రత్యేకతను వివరించారు. డివిజన్ మహిళలతో కలిసి చేతులకు గోరింటాకు పెట్టుకొని ఆట పాటలతో ఆకట్టుకున్నారు. మహిళలు ఆషాడమాసంలో గౌరీ దేవికి ప్రతిరూపంగా భావించే గోరింటాకు నెలలో ఒక్కరోజైనా చేతికి పెట్టుకుంటే మంచి ఆరోగ్యం, సౌభాగ్యం వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరినాట్లు వేస్తున్న మహిళా కూలీలు

ముమ్మరంగా వరినాట్లు

ధర్మారం,జూలై13: మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ బావుల కింద వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వానకాలంలో ఇప్పటి వరకు మండలంలో ఆశించిన వర్షాలు కురవలేదు. చెరువులు, కుంటల్లోకి నీరు చేరలేదు. వరిలో సన్న రకాల సాగు కోసం నర్సింహులపల్లి,బుచ్చయ్యపల్లి,దొంగతుర్తి,ఖిలావనపర్తి తదితర గ్రామాల్లో వ్యవసాయ బావుల కింద రోహిణి కార్తెలో పలువురు రైతులు వరి నార్లు పోశారు. నార్లు ఎదగడంతో రానున్న రోజుల్లో వర్షాలు కురవ కపోతాయా అనే ఆశతో రైతులు బావుల్లో ఉన్న కొద్దిపాటి నీటి ఆధారంగా వరి నాట్లు వేసుకుంటున్నారు. కొంత మంది రైతులు ఇప్పటికే నాట్లు పూర్తి చేశారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో వరి నాట్లు వేస్తూ కనిపిస్తున్నారు. దీంతో సాగు సందడి కనిపిస్తోంది.కానీ మండలంలో ఎస్సారెస్పీ కాల్వలు,చెరువులు,కుంటలు, వాగుల కింద సాగు జాడే లేదు. రెండు నెలల్లో తీవ్ర వర్షాభావం ఉండడంతో గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నీరు చేరక వెలవెలబోతున్నాయి. ఇక ఎస్సారెస్పీలో నీటి మట్టం కేవలం 12 టీఎంసీల వరకే ఉండటంతో కాల్వల కింద ఈ సారి వరి సాగు అవుతుందా లేదా అనుమానంతో ఉన్నారు. మొత్తం మీద ఎస్సారెస్పీ కాల్వలు, చెరువులు, కుంటలు, వాగుల కింద వరి సాగు చేసే రైతులు మాత్రం వరుణుడిపై ఆశతో ఉన్నారు.

గోరింటాకు వేడుకలు

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 13: పట్టణంలోని 25వ డివిజన్ ఆర్టీసీ కాలనీ మహిళలు గుజ్జుల సుమ లత ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు నిర్వహించారు. కార్పొ రేటర్ నగునూరి సుమలత రాజు, కాలనీ మహిళ లు అధిక సంఖ్యలో ఉన్నారు. జవహర్ నగర్‌లోని సరస్వతి వి ద్యామం దిర్‌లో మెహేంది కార్నివల్ నిర్వహించారు. స్కూల్ ప్రబంధన కారిణి సోమారపు లావణ్య పాల్గొని పిల్లలకు ఆషాడ మాసం విశిష్టతను వివరించారు. సరస్వతి విద్యా మందిర్ కార్యదర్శి రవీందర్ ఉన్నారు.

గోరింటాకు వేడుకల్లో చిన్నారులు, సోమారపు లావణ్య

బాధిత కుటుంబానికి పరామర్శ

మంథని, జూలై 13: పట్టణంలోని విశ్వబ్రాహ్మణ వీధికి జంబోజు రాజయ్య ఇటీవల మృతి చెందగా శనివారం దశ దిన కర్మ కార్యక్రమం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ హాజరై రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజయ్య కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తగరం శంకర్‌లాల్, కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఆలయ అర్చకుల బదిలీలు సబబు కాదు

రామగిరి, జూలై 13: అర్చకులకు బదిలీ సులువైన సహేతుకమైన విధానం కాదనీ, అర్చకుడిని కూడా ఉద్యోగిలా చూడడం సరైంది కాదని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి సూచించారు. అర్చకులు, దేవాలయాలు ఏర్పడిన తర్వాతే దేవాదాయ శాఖ ఏర్పడిందని పేర్కొన్నారు. కొన్నేండ్ల తపఃశక్తి ధారబోసి భగవంతుడితో ఏర్పడిన బంధం విడదీయరానిదన్నారు. రిలీజియస్ స్టాఫ్‌గా ఉన్న వీరికి ఈ బదిలీలు వర్తింపజేయవద్దని కోరారు.

నిరుపేద కుటుంబాలకు సాయం

కమాన్‌పూర్, జూలై 13: మండల కేంద్రంలోని రాంనగర్‌కు చెందిన మట్ట గోపాల్, పెంచికల్‌పేటలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన ఇరుగురాల లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ద్వారా మట్ట గోపాల్ కుటుంబంకు 50 కిలోలు, లక్ష్మీ కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. కేశవనగర్‌కు చెందిన తోటపల్లి భూమయ్య గొంతు క్యాన్సర్‌తో బాధపడుతుండగా నెలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్, లింగయ్య, చంద్రశేఖర్, కన్నూరి నగేశ్, చిప్పకుర్త అరవింద్, జంగపల్లి శ్రీను, రవి, తిరుపతి, సంతోష్, రాజయ్య, నర్సయ్య, సాంబమూర్తి పాల్గొన్నారు.

డ్రగ్స్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 13: పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులం పాఠశాలలో రామగుండం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ, గంజాయి నిర్మూలనపై ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలతో కలిగే దుష్ఫలితాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాల కోసం యువత చెడు మార్గాలను తొక్కవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అనే నినాదం ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ శిరీష, ఉపాధ్యాయులు వెంకటేశ్, సురేశ్, కనకరాజు, ఎక్సైజ్ సిబ్బంది ప్రసాద్, నరేశ్, తదితరులు ఉన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

గోదావరిఖని, జూలై 13: సింగరేణిలోని ఆర్‌వీఆర్ ఓబీ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులను అకారణంగా విధుల నుంచి తొలగించడం సరికాదని, వెంటనే పనిలోకి తీసుకోవాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఓబీ కంపెనీ కార్మికులతో సమావేశమై మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమీప నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌వీఆర్ కంపెనీ ముందు ధర్నా చేశారు. ప్రతికారంగా ఓబీ కంపెనీ యాజమాన్యం కంపెనీలో పనిచేస్తున్న 450మంది కార్మికులను తొలగించి కంపెనీని నడపలేమంటూ చేతులెత్తేడయం సరికాదన్నారు. ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా కంపెనీని మూసివేస్తున్నట్లు ప్రకటించడంపై లేబర్ అధికారులు జోక్యం చేసుకొని ఆర్‌వీఆర్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాజేశంకు తెలంగాణ గాన కోకిల అవార్డు

అవార్డు అందుకుంటున్న రాజేశం

రామగిరి, జూలై 13: మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సామాజిక కార్యకర్త, సాహితీవేత్త నూనె రాజేశం గాన కోకిల అవార్డు అందుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమ పీపుల్స్ మూమెంట్ సంస్థ అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్ అవార్డును అందజేశారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

సుల్తానాబాద్ రూరల్ :మొక్క నాటుతున్న జడ్జి రవీందర్

సుల్తానాబాద్ రూరల్,జూలై 13: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని మేడ్చల్ జిల్లా జడ్జి సట్టు రవీందర్ అన్నారు. కొదురుపాకలోని హనుమాన్ ఆలయ ఆవరణలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన జడ్జి సట్టు రవీందర్ హాజరై స్థానికులతో కలిసి మొక్కలు నాట్టారు. కార్యక్రమంలో నాయకులు సాగర్‌రావు, రాజాగౌడ్, మల్లేశం, అనందరావు, యాసీన్, శ్రీధర్‌గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా దుర్గాదేవి బోనాల ఉత్సవం

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళా భక్తులు

ధర్మారం,జూలై13: ఎర్రగుంటపల్లి శివారులోని పరివార సమేత శ్రీ దుర్గాదేవి ఆలయంలో శనివారం అమ్మవారి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహ